విశాలాంధ్ర శ్రీకాకుళం
సోమవారం 23, సెప్టెంబరు 2024

జిల్లేడు ద్రావణంతో రైతులకు ఉపయోగం

విశాలాంధ్ర - కవిటి : జిల్లేడు ద్రావణం తయారుచేసి వాటిని వినియోగించడం ద్వారా రైతులకు ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇంచార్జ్ తులసయ్య సూచించారు. ఈ మేరకు ఆదివారం మండలంలో గల సిలగాం పంచాయతీ లోని జమేధారు పుట్టుగ గ్రామంలో దాసరి దేవి, శ్రీ గణేశ మహిళా సంఘ రైతులతో జిల్లేడు ద్రావణం తయారు చేసే విధానాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 200 లీటర్లు జిల్లేడు ద్రావణాన్ని మహిళా సంఘ రైతులతో తయారు చేయించారు. ఈ ద్రావణం యొక్క ఉప యోగాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్మెంట్ సిహెచ్ఓ కొయ్యాలి బాబు, ఏఎన్ఎం, ఆశ వర్కర్, అంగన్వాడి సిబ్బంది, ఐసిఆర్పి సంతోషి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పెట్టుబడి సహాయం అందించేందుకు కృషి : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర - టెక్కలి : ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటలలో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని, రైతులకు పెట్టుబడి సహాయం అందించేందుకు కృషి చేస్తున్నామని, చంద్రబాబు 6 పథకాలలో భాగంగా దీపావళి రోజున ఉచిత గ్యాస్ పంపిణీ చేయనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. టెక్కలి నియోజకవర్గం కోటబొమ్మాళి మండలం కొత్తపల్లి గ్రామంలో ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపల్లి పరిసర గ్రామాల్లో ఉన్న సమస్యలను తెలియజేయాలని గ్రామస్తులకు తెలియజేయగా గ్రామంలో విద్యుత్, రహదారి, తదితర సమస్యలపై గ్రామస్తులు మంత్రికి వివరించారు. ప్రజల ఆరోగ్యమే ముఖ్య లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని అందులో భాగంగా కొత్తపల్లి గ్రామానికి సుజలధారా తో ఇంటింటికి త్రాగునీరు అందించడానికి చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు అవసరమైన శాఖలు తన దగ్గరే ఉన్నట్లు ఎవరికీ ఎ సమస్య వచ్చినా తన దగ్గరకు వస్తే పరిష్కారం చూపిస్తానని మంత్రి అన్నారు. గత ప్రభుత్వం గడచిన అయిదేళ్లలో మొత్తం 12 లక్షల కోట్లు అప్పులు చేసిందని వివరించారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని కోలుకోని దెబ్బ తీసిందన్నారు. సహజ వనరులు, ఇసుకపై భారీ ఎత్తున దోపిడి చేసిందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేయడానికి అన్ని విధాల చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. సార్వత్రిక ఎన్నికలలో కూటమికి అవకాశం ఇచ్చిన ప్రజలందరికీ అభినందనలు తెలియజేశారు. అంతే కాకుండా రాష్ట్రంలో 22 మంది పార్లమెంట్ సభ్యులను గెలిపించి కేంద్రంలోని పట్టు కల్పించారని అన్నారు. వంద రోజుల్లో కేంద్ర ప్రభుత్వం సహకారం అందించడం వలనే కొంత సంక్షేమం సాధించడమైనదన్నారు. కష్ట సమయంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు పింఛన్లు ఒకేసారి రూ.1000 పెంచి రూ.4 వేలు ఇవ్వడం ఒకటైతే, మొదటి నెల ఒక్కొక్కరికీ రూ.7000 లు చొప్పున ఒకరోజు రాష్ట్రం మొత్తం మీద 65.18 లక్షల మందికి ఇంటింటికీ వెళ్లి రూ.4,408 కోట్లు పంపిణీ చేయడం దేశంలోనే ఒక తిరుగులేని సంక్షేమ చరిత్రన్నారు. వాలంటీర్లు కంటే ముందుగానే అధికారులు ఫించన్లు అందజేయడమైనదని చెప్పారు. అర్హత లేనివారికి ఫించన్లు అని పేపర్లో వస్తే వాటిపై విచారణ చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ కు చెప్పానని మంత్రి పేర్కొన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఫించను అందజేస్తామని, ఎవరైనా అర్హత లేనివారు ఫించన్లు తీసుకుంటే అలాంటి వారి పేర్ల గ్రామస్తులే స్వచ్ఛందంగా చెప్పాలని పేర్కొన్నారు. రోడ్లు అధ్వాన్నంగా ఉన్న ప్రతీ గ్రామంలో సిమెంట్ రోడ్లు వేయించడానికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. చంద్రబాబు పేదలపాలిటీ దేవుడని పేదవారి ఆకలి తీర్చడానికి అన్న క్యాంటీన్లను రాష్ట్ర వ్యాప్తంగా పునఃప్రారంభించడం జరిగిందని, పేద ప్రజల కోసం కేవలం 5 రూపాయలకే అద్భుతమైన ఆహారాన్ని అందిస్తున్నామని అన్నారు. టెక్కలి, సంతబొమ్మాళి, కోటబొమ్మాళిలలో సొంత డబ్బులతోనే అన్న క్యాంటీన్ లను నిర్వహించడం జరుగుతుందని, త్వరలో ప్రభుత్వం అన్న క్యాంటీన్లు ప్రారంభించేలా చర్యలు చేపడుతుందని మంత్రి వివరించారు. నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ మెగా డీఎస్సీతో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చేపట్టడం జరుగుతోందన్నారు. ప్రజలకు నిద్ర లేకుండా చేసిన "ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్"ను చంద్రబాబు రద్దు చేశారని, తద్వారా ప్రజల ఆస్తులకు భద్రత కల్పించడమైనదని, త్వరలోనే రాజముద్రతో పాస్ పుస్తకాలు జారీ చేస్తామన్నారు. తక్కువ ధరలకే నాణ్యమైన మద్యం అందిస్తామని చెప్పారు. ఉద్యోగులకు 1వ తేదీన జీతాలు ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతీ ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో ఉన్న సమస్యలను తప్పకుండా పరిష్కారం చేస్తామన్నారు. విద్యుత్ సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని ఎలక్ట్రికల్ ఎఈని ఆదేశించారు. నందిగాం మండల రైతులకు మంచి జరుగుతుందన్నారు. గ్రామంలో ఉన్న సమస్య సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తామన్నారు. వంద రోజుల పాలన సంతృప్తి నిచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. త్వరలోనే వివిధ కులాల వారికి రుణాలు అందజేస్తామని చెప్పారు. ఇంటిలో భర్త మరణిస్తే భార్యకు ఫించను వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. గత ప్రభుత్వకాలంలో పింఛన్ల పంపిణీల్లో అక్రమాలు చోటు చేసుకున్నాయని వికలాంగులు కాని వారికి పింఛన్లు అందజేశారని, అటువంటి పొరపాట్లు మన ప్రభుత్వంలో జరగవని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్లు అందజేసేలా చర్యలు చేపడతామన్నారు. అంతేకాకుండా తల్లికి వందనం అందజేసేందుకు చర్యలు చేపట్టామని ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టెక్కలి రెవెన్యూ డివిజనల్ అధికారి సుదర్శన దొర, కోటబొమ్మాళి మండల ప్రత్యేక అధికారిణి బి.సి కార్పొరేష్ ఇడి గడ్డెమ్మ, ప్రెసిడెంట్ శిమ్మ సింహాచలం తహసీల్దార్ అప్పలరాజు, ఎంపిడిఓ ఫణింద్ర, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రయోజనం కోసమే మంచి ప్రభుత్వం : ఎమ్మెల్యే బగ్గు

విశాలాంధ్ర - పోలాకి : అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం కలిగేటట్లు పాలన అందించడమే మంచి ప్రభుత్వం ఉద్దేశమని నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. ఆదివారం చెల్లాయివలసలో ఏర్పాటు చేసిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 11 లక్షల కోట్లు రూపాయలు అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాలా తీసిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. గత పాలకులు నిరుద్యోగాన్ని భూతంలా పెంచారన్నారు. అందుకు 16437 ఉపాధ్యాయుల పోస్టుల కు నోటిఫికేషన్ ఇచ్చినట్లు తెలిపారు. వేలాది మందికి ఉపాధి కలిగించేందుకు ఎన్నో పరిశ్రమలతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు చెప్పారు. నాడు అన్న ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన 30 రూపాయలు సామాజిక పెన్షన్ నేడు నాలుగు వేల రూపాయలకు పెంచిన ఘనత టిడిపి ప్రభుత్వంకి దక్కిందని కొనియాడారు. గ్రామ స్వరాజ్యం వర్ధిల్లాలని గ్రామ అభివృద్ధికి 1452 కోట్ల రూపాయలు ప్రభుత్వం విడుదల చేయనున్నట్లు తెలిపారు. పంచాయతీలలో చింతువానిపేట కంబలవానిపేటకు సిసి రోడ్లు నిర్మాణంకు నిధులు వెచ్చించినట్లు తెలిపారు. 100 రోజులు పాలనతో ప్రజల విశ్వాసం పొందినట్లు చెప్పారు. రాష్ట్రంలో175 అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇటీవల ప్రకృతి విపత్తులను తట్టుకోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. 180 కోట్ల రూపాయలతో తాత్కాలిక రోడ్ల మరమ్మతుల కోసం నిధులు వెచ్చించినట్లు చెప్పారు. మాజీ జిల్లా ప్రాదేశిక సభ్యులు రోణంకి కృష్ణం నాయుడు మాట్లాడుతూ ప్రస్తుత పాలనలో వాస్తవాలు ఆ వాస్తవాలు తెలుసుకోవాలని అలాగే హక్కులు బాధ్యతలను కూడా గుర్తెరగాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ మురళీధర్ మండల అభివృద్ధి అధికారిని ఉషశ్రీ తాహసిల్దార్ ఎం సురేష్ కుమార్ మాట్లాడారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మిరియపల్లి వెంకట అప్పలనాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు వెంకటేశ్వరరావు స్థానిక సీనియర్ నాయకులు ఎంపిటిసి కోట అప్పారావు బైరి భాస్కరరావు చిట్టి సింహాచలం లుకలాపు రాంబాబు బోర వెంకటరావు సచివాలయ సిబ్బంది పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

హుదూద్ ఇళ్ల మరమ్మతులకు రూ. 3.60 కోట్లు మంజూరు

- పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ - లబ్ధి పొందని పాత లబ్దిదారులకు ప్రాధాన్యత

పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

విశాలాంధ్ర - పలాస : పలాస నియోజకవర్గంలో గతంలో టీడీపీ హయాంలోనే నిర్మించిన హుదూద్ ఇళ్లు ఇప్పటివరకు లబ్ధిదారుల చెంతకు చేరకపోవడంతో పాడయ్యాయని, ఈ నేపథ్యంలో మరమ్మతులు చేయించేందుకు కూటమి ప్రభుత్వం రూ. 3.60 కోట్లను మంజూరు చేసినట్టు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష స్పష్టం చేశారు. ఆదివారం పలాస నియోజకవర్గ కేంద్రంలోని ఆమె కార్యాలయంలో మీడియాకు పత్రికా ప్రకటన విడుదల చేశారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి ఇంగిలిగాం, వజ్రపుకొత్తూరు మండలంలోని బెండికొండ సమీపంలో కొట్లాది రూపాయల వ్యయంతో అప్పటి టీడీపీ ప్రభుత్వం హుదూద్ ఇళ్లను నిర్మించిన విషయాన్ని గుర్తు చేశారు. తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ ఇళ్లను లబ్ధిదారులకు అందించకుండా నిర్లక్ష్యం చేసిందన్నారు. ఆనాడు ప్రతిపక్షంలోనున్న టీడీపీ నేతలు ఆ ఇళ్లను పేదలకు అందించాలని మొత్తుకున్నప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదని విచారం వ్యక్తం చేశారు. అయితే మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ఆ ఇళ్లకు మరమ్మతులు చేసి లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. అయితే ఈ ఏడేళ్లలో ఎన్నో మార్పులు జరిగాయని వివరిస్తూ ఈ మేరకు కలెక్టర్ నూతన మార్గదర్శకాలను తయారు చేసినట్లు చెప్పారు. పాత లబ్దిదారులు ఇప్పటివరకు వలు పథకాల్లో లబ్ది పొందితే వారిని మినహాయించి నూతన లబ్ధిదారులకు అవకాశం కల్పించనున్నట్టు వివరించారు.

ప్రజల ఆరోగ్యమే ముఖ్య లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది

శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : ప్రజల ఆరోగ్యమే ముఖ్య లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది, పేదవారి ఆకలి తీర్చడానికి అన్న క్యాంటీన్ల, రాష్ట్రంలో ప్రస్తుతం ప్రజలకు సంతృప్తికర పాలనందుతోందని శ్రీకాకుళం శాసన సభ్యులు గొండు శంకర్ అన్నారు. శ్రీకాకుళం గొంటి వీధిలో ఆదివారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని సంక్షోభం నుంచి సంక్షేమం వైపు నడిపిస్తున్న ఇది మంచి ప్రభుత్వమన్నారు. ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే సంక్షోభంలోనూ సంక్షేమం అందించేందుకు 40 సంవత్సరాలు సుదీర్ఘ రాజకీయ చరిత్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి రాష్ట్రాన్ని సంక్షేమ అభివృద్ధి పథంలోకి తీసుకువెళుతున్నారని పేర్కొన్నారు. అభివృద్ధికి రెక్కలు తొడిగి, మొదటి 100 రోజుల్లోనే 'ఇది మంచి ప్రభుత్వం!' అని ప్రజలతో అనిపించు కుంటోందన్నారు. ఈ కూటమి ప్రభుత్వం ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు వివరాలు తెలియజేసే కరపత్రాల పంపిణీ, స్టిక్కర్లు అంటించే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. మాటలకే పరిమితం కాకుండా ఇచ్చిన 6 హామీలు నెరవేర్చేదిశగా అడుగులు వేస్తూ ప్రజా సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. అందులో భాగంగా మెగా డీఎస్సీతో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చేపట్టి నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ, పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 5 రూపాయలతోనే ఆకలి తీర్చే 175 అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది స్థానిక నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మధుకేశ్వరుని దర్శించిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సుబ్బారెడ్డి

విశాలాంధ్ర - జలుమూరు : ప్రముఖ పుణ్యక్షేత్రం జలుమూరు మండలం శ్రీముఖలింగం గ్రామంలో కొలువై ఉన్నటువంటి శ్రీ మధుకేశ్వర స్వామిని రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సుబ్బారెడ్డి కుటుంబ సమేతంగా ఆదివారం దర్శించి స్వామికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అర్చకులు స్వామివారి జన్మ ఆలయ నిర్మాణ గాదలను స్వామి చరిత్రను వివరించి ఆశీర్వచనాలు అందించారు. ముందుగా దేవాదాయ ధర్మాదాయ శాఖ తరపున కార్యనిర్వాహన అధికారి ప్రభాకర్ రావు వారిని గౌరవపూర్వమైన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఉన్న శిల్ప సౌందర్యాన్ని జడ్జి కుటుంబం సందర్శించి ఆనందించారు. ఆయనతో పాటు శ్రీకాకుళం జడ్జి జునై అహ్మద్ కోటబొమ్మాళి ప్రధాన్ న్యాయమూర్తి పి ప్రసన్న లత, నర్సంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, పలువురు న్యాయవాదులు స్థానికులు పురోహితులు పాల్గొన్నారు.

అరసవల్లి ప్రసాదాలు పరిశీలించిన ఎమ్మెల్యే శంకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ఇటీవల రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఆరోగ్య ప్రదాత అరసవిల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి లడ్డూ ప్రసాదాన్ని ఎమ్మెల్యే గొండు శంకర్ పరిశీలించారు. ఆయన అరసవల్లి ఆలయ పరిసరాల్లో ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా భక్తులకు అందజేస్తున్న సౌకర్యాలను, క్యూలైన్లను పరిశీలించి మెరుగైన సేవలు అందించాలని ఆలయ సిబ్బందికి సూచించారు. ముందుగా స్వామి వారిని దర్శించుకుని ప్రసాదాల కార్యశాలను పరిశీలించారు. నిత్యాన్నప్రసాద పాకశాలను పరిశీలించి భక్తులతో కలిసి అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ అన్న ప్రసాదం తయారీలో నిర్దేశాలను పాటిస్తున్నారన్నారు. ఇంకా పాతపద్ధతులనే అనుసరించి ప్రసాదాలను తయారు చేస్తున్నారని పాకశాలను ఆధునీకరించాల్సిన అవసరం ఉందన్నారు. భక్తుల మనోభావాల దృష్ట్యా నాణ్యమైన ప్రసాదాన్ని అందజేయాలని నాణ్యతలో రాజీ పడొద్దని అధికారులకు సూచించారు. అలాగే ఇంద్ర పుష్కరిణి, ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. దేశంలోనే అరసవల్లికి ప్రఖ్యాత పుణ్యక్షేత్రంగా పేరు ప్రతిష్టలు ఉన్నాయని కావున అధికారులంతా చిత్తశుద్ధితో విధులు నిర్వహించి మరింత ఖ్యాతి పెంచేలా కృషి చేయాలని సూచించారు. ఈయనతో పాటు ఆలయ ఈవో డీఎల్వీ రమేష్‌బాబు, ఆలయ అధికారులు, సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సుబ్బంపేటలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - నందిగాం : మండలం ఉంద్రాయివలస పంచాయతీ సుబ్బంపేటలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు అనిత ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సుమారు 20 మందికి రక్త నమోనాలు సేకరించి పరీక్షల కోసం పంపించారు. అదేవిధంగా సుమారు 80 మందిని ఆరోగ్య పరీక్షలు చేపట్టి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం!

ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

విశాలాంధ్ర - నరసన్నపేట/ పోలాకి : రాష్ట్రంలోని ప్రజల సంక్షేమమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం లక్ష్యం అని నియోజకవర్గ ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి అన్నారు. ఆదివారం పోలాకి మండలంలోని చెల్లాయి వలస గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, రమణమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు అయిందన్నారు. ఈ 100 రోజుల పాలనలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసి ఇది మంచి ప్రభుత్వం అనిపించుకున్నారని తెలిపారు. వృద్ధుల పెన్షన్ రూ.4,000, వికలాంగుల పెన్షన్ రూ.6,000, లక్షలాది ప్రజల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్లు, యువత భవిష్యత్తుకు మెగా డీఎస్సీ, ప్రజల ఆస్తుల భద్రతకు ల్యాండ్ టైటిలింగ్ యాక్టర్ రద్దు, విజయవాడ పరిసర ప్రాంతాల వరద బాధితులను ఆదుకోవడం తదితర మంచి పనులతో ముఖ్యమంత్రి, చంద్రబాబు నాయుడు ముందుకు సాగుతున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్రాల్లో ప్రజల ప్రభుత్వాలు ఉన్నాయని, ప్రజల కోసమే అహర్నిశలు పనిచేస్తాయని ఎమ్మెల్యే, రమణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలాకి మండల పరిశీలకులు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి, వెంకట్రావు, పోలాకి మండల టిడిపి అధ్యక్షులు, మిరియా పల్లి వెంకట అప్పలనాయుడు, టిడిపి ప్రతినిధులు, బైరి భాస్కరరావు, రోణంకి కృష్ణంనాయుడు, లుకులాపు రాంబాబు, తహసిల్దార్, ఎం. సురేష్ కుమార్, ఎంపీడీవో, ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు.

లయన్ డా.తెప్పలకు జీవిత సాఫల్య పురస్కారం

విశాలాంధ్ర - పలాస : హైదరాబాద్ డాక్టర్ దేవులపల్లి ఆదర్శ కళానిలయం ద్వారా ఆదివారం పలాసకు చెందిన సీనియర్ రచయిత, నటులు, జన జాగృతి వ్యవ స్థాపక అధ్యక్షులు లయన్ డా.తెప్పల కృష్ణ మూర్తికి అత్యంత ప్రతిష్టా త్మకమైన జీవిత సాఫల్య పురస్కారం లభించింది. సాహితీ రంగంలోను, లయనిజంలోను మూడు దశాబ్దాలుగా విశిష్ట సేవలందిస్తున్నందుకు గాను ఈ పురస్కారం అందజేసినట్లు తెలిపారు. షీల్డు, దుశ్శాలువా, ప్రశంసా పత్రం, పగిడి, హారంతో ఘనంగా కృష్ణమూర్తిని ముఖ్య అతిథి రాంరెడ్డి భోఖ్య ఐపీస్ ఎస్పీ సీఐడి, సినీ నటులు రాజేంద్ర కుమార్, గణేష్ రెడ్డి, ఫోక్ సింగర్స్ భిక్షు నాయక్, ఉష మరియు జబర్దస్త్ నటులు నవీన్, అప్పారావు, వినోద్‌లు ఘనంగా సన్మానం చేసారు. ఈ సందర్భముగా పలాస కాశీబుగ్గ లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ హనుమంతు ఎండు దొర, జనజాగృతి అధ్యక్షులు లయన్ డా.కుమార్ నాయక్, ఉద్దానం సాహితీ వేదిక అధ్యక్షులు లండ రుద్రమూర్తి కృష్ణ మూర్తికి అభినందనలు తెలిపారు.

విద్యార్థుల భవిష్యత్తుకు తల్లిదండ్రుల పాత్ర కీలకం

ప్రిన్సిపాల్ బిందు మాధవి

విశాలాంధ్ర- కవిటి : విద్యార్థుల భవిష్యత్ బాగుండాలంటే ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ వండి బిందుమాధవి అన్నారు. ఈ మేరకు ఆదివారం కవిటి మండల కేంద్రంలో గల శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణంలో తల్లిదండ్రుల సమావేశం ప్రిన్సిపాల్ వండి బిందు మాధవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పాఠశాల అడ్మినిస్ట్రేటర్ రాణి మాట్లాడుతూ విద్యార్థుల అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే తల్లితండ్రులు పాత్ర కీలకమని అన్నారు. ప్రస్తుత పరిస్థితులలో విద్యార్థులు బాగుపడాలంటే తల్లిదండ్రులు ప్రతిరోజు విద్యార్థులతో ఇంట్రాక్ట్ అయి సెల్ ఫోన్స్‌కు దూరంగా ఉంచాలని ప్రస్తుత సమాజంలో జరుగుతున్న అన్ని రంగాలలో విద్యార్థులకు తర్ఫీదునిస్తూ ముందుకు నడిపించాలని అన్నారు. విద్యార్థులకు కమ్యూనికేషన్స్ స్కిల్స్ అలాగే కష్టపడి చదివే కంటే ఇష్టపడి చదివేటట్లు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

లయన్స్ ఆధ్వర్యంలో ప్రపంచ శాంతి దినోత్సవం

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శని వారం సాయంత్రం ప్రపంచ శాంతి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మారుతి నగర్ 2వ వీధిలో ఉన్న శ్రీ జ్ఞాన జ్యోతి స్కూల్ కు చెందిన విద్యార్థులు నిర్వహించే ర్యాలీలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు. సందర్భంగా నరసన్నపేట మిలీనియం లయన్స్ క్లబ్ అధ్యక్షులు, రమణ సాహూ మాట్లాడుతూ ప్రపంచంలోని మనుషులందరూ శాంతికాముకులై ఉండాలని, అశాంతిని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ చేతులు కలపాలని, అలాంటప్పుడే ప్రపంచంలోని అన్ని దేశాలు అభివృద్ధి వైపు పయనిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు, ఊన్న రంగనాథ్, తూముల శ్రీనివాసరావు, బోయిన బాలకృష్ణ, పొట్నూరు రమేష్, బుజ్జి, శిల్లా శ్రీనివాసరావు, కే రమేష్, సాయిరాం, శ్రీ జ్ఞాన జ్యోతి స్కూల్ ప్రతినిధులు, బోర రామారావు, వెలమల భాస్కరరావు, తర్ర సత్యనారాయణ, పాగోటి లక్ష్మి, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన 'ఎర్రన్న విద్యాసంకల్పం' గ్రూప్ - 2 మాక్ టెస్ట్

- గత 2 ఏళ్లుగా నిర్విరామంగా కొనసాగుతున్న ప్రక్రియ
- గ్రూప్స్ అభ్యర్థులకు వెన్నుదన్నుగా నిలుస్తున్న కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు



విశాలాంధ్ర - శ్రీకాకుళం : జిల్లాలోని ప్రతిభ కలిగిన గ్రూప్స్ అభ్యర్థులకు వెన్నుదన్నుగా నిలిచేందుకు కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రారంభించిన ఎర్రన్న విద్యాసంకల్పం కార్యక్రమం గత 2 ఏళ్లుగా నిర్విరామంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఇప్పటికే వివిధ పోటీ పరీక్షలు, ఉచిత కోచింగ్ నిర్వహిస్తుండగా.. అభ్యర్థులు ఎప్పటికప్పుడు తమను మెరుగు పరుచు కోడానికి మాక్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు నగరంలోని విద్యాధరి డిగ్రీ కళాశాలలో ఎర్రన్న విద్యాసంకల్పం గ్రూప్ - 2 మెయిన్స్ అభ్యర్థులకు 3వ మాక్ టెస్ట్ ఆదివారం నిర్వ హించారు. ఇందులోని శ్రీకాకుళం, పలాస, టెక్కలి లో నిర్వహించిన పరీక్షకు దాదాపు 250 మంది అభ్యర్థులు హాజరయ్యారు. పేపర్ 1 ఉదయం 9.30 గంటల నుంచి 12 గంటల వరకు, పేపర్ 2 మధ్యాహ్నం 2 గంటల నుంచి 4.30 గంటల వరకు నిర్వహించారు. పోటీ పరీక్షల బోధనలో అపార అనుభవం కలిగిన ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి బోధన, పరీక్షల నిర్వహణలో తన వంతు సహకారం అందిస్తున్నారు.

సద్వినియోగించుకోవాలి... కేంద్ర మంత్రి

ఎర్రన్న విద్యాసంకల్పం గ్రూప్ - 2 మాక్ టెస్ట్ - 3 నిర్వహణ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారు. ఈ మేరకు ఢిల్లీ నుంచి ఆయన ప్రకటన విడుదల చేశారు. ప్రతిభ కలిగిన విద్యార్థులకు తనవంతు సహకారం, ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు.

లడ్డు అపచార బాధితులను కఠినంగా శిక్షించాలి

శ్రీ కన్యకా పరమేశ్వరి కళింగ వైశ్యయువజన సంఘం సభ్యులు

విశాలాంధ్ర - కవిటి : తిరుమల లడ్డూ ప్రసాదం పైపివైజి పుట్టుగలో శ్రీ కన్యకా పరమేశ్వరి కళింగ వైశ్య యువజన సంఘం సభ్యులు ఓంనమో వెంకటేశాయ స్మరణ చేస్తూ తమ నిరసన తెలియజేశారు. తిరుమల వేంకటేశ్వం స్వామి వారి ప్రసాదంలో జరిగిన అవతవకలు పై వివిధ జంతు కొవ్వులను కలిపిన వైనంపై విశ్వహిందూ పరిషత్ పిలుపు మేరకు స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి కళింగ వైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో స్వామి వారి లడ్డూ ప్రసాదంలో జరిగిన అపచారానికి బాధ్యులను కఠినంగా శిక్షించాలనీ తిరుమల పవిత్రతను కాపాడాలనీ, హిందూ దేవాలయాలపై అన్య మతస్థుల పెత్తనం తొలగించి, దేవాలయాలను, దేవాలయాల నిర్వహణను దేవాదాయ శాఖ నుండి తొలగించి హైందవ పీఠాధిపతులకు అందజేయాలని ఈ సందర్భంగా కోరారు. జరిగిన అపచారానికి శరణాగతితో ఓం నమో వెంకటేశాయనమః అనే నామాన్ని 108 సార్లు, గోవింద నామాలు భజించారు. అలాగే గావింద నామ స్మరణ తో తమ నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు రమేష్, ఈవరి రమణమూర్తి, మద్ది వెంకట రమణ, వామనమూర్తి, శ్రీ చింతామణి యూత్ సభ్యులు, యోగి, సూరిపుట్టుగ యూత్, షణ్ముఖ, జగతి గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ మత్యకార సదస్సుకు టీడీపీ నాయకులు దాసరాజు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : మత్సకారుల సమస్యలపై ఢిల్లీలో నిర్వహించిన అవగాహనసదస్సుకు, సంత బొమ్మాలి మండలం మరువాడ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి, సామాజిక కార్యకర్త, జిల్లా తెలుగుదేశం పార్టీ యువత కార్యదర్శి, సూరాడదాసరాజు పాల్గొన్నారు. రాష్ట్రమత్యశాఖ మంత్రివర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు, జిల్లా మత్స్య శాఖాఅధికారి సిఫారుసు మేరకు, ఢిల్లీలో జరిగిన మత్స్యకారుల సదస్సులో పాల్గొన్నట్లు, దాసరాజు తెలిపారు. ఈ సదస్సులో జిల్లాలోకల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగిందని ఆయన తెలిపారు. తనతో పాటు పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి నౌపడా సత్యనారాయణ, మాత్యకార సంఘాల నాయకులు, చీకటి శ్రీరాములు, పాల్గొన్నట్లు తెలిపారు. అనంతరం కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును కలిసినట్లు ఆయన తెలిపారు.

మండలంలో 'ఇది మంచి ప్రభుత్వం'

విశాలాంధ్ర - సోంపేట : ఆదివారం "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా సోంపేట మండలంలోని పాలవలస, కర్తలిపాలెం, పాత్రకొండ పంచాయతీల్లో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వంద రోజుల ఎన్డీఏ కూటమి పాలనలో ప్రజలు ప్రభుత్వం పట్ల ఎంత సంతృప్తిగా ఉన్నారనేది పరిశీలన చేస్తూ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పట్ల ప్రజలు తాలూక భావన ఎలా ఉంది, అలాగే వంద రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమంతో పాటు అభివృద్ధి సమ ప్రాధాన్యతనిస్తూ ప్రత్యేకంగా నిరుద్యోగము అరికట్టడానికి యువతకు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు తీసుకుని నైపుణ్యాలు అభివృద్ధి చేసి నిరుద్యోగాన్ని తగ్గించే దిశగా ప్రణాళికలు, ముఖ్యంగా మొన్న సంభవించిన వరదల్లో ప్రభుత్వ పనితీరు పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి సూరాడ చంద్రమోహన్, మండల పార్టీఅధ్యక్షుడు మద్దిల నాగేశ్వరరావు, చెల్లూరి ధర్మారావు, బైరాగి, కృష్ణారావు, తామాడ పాపారావు, సవరయ్య, దుర్గసి మాధవరావు, బురద విశ్వనాథం, బేసి లోకనాథం, కిషోర్, జోగారావు, గణపతి, కోదండరావు పాల్గొన్నారు.

దోషులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - నందిగాం : జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన పురస్కరించుకొని ఈ నెల రెండవ తేదీన మండలం గొల్లవూరులో ఫ్లెక్సీలను ఉదయం కట్టారు సాయంత్రానికల్లా వాటిని గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి చింపేశారని వారిని పట్టుకుని కఠినంగా శిక్షించాలని ఆ పార్టీకి చెందిన అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి టెక్కలి కనితి కిరణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు నందిగాం హెచ్‌సీ డిలేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. ఆయన వెంట చిరంజీవి షన్ముఖ, సోమేష్ ఉన్నారు.

రక్తదాతలు..ప్రాణదాతలు

విశాలాంధ్ర - మందస : సమాజ సేవే ధ్యేయంగా పని చేస్తూ ప్రజల కోసం పలు రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, మెగా రక్తదాన శిబిరానికి ప్రజలు, యువత స్పందించి రక్తదానం చేయడం పట్ల మందస సూర్యోదయ పాఠశాల, అగ్నిగంగ జ్యూయలర్స్ అధినేతలు మోనంగి మధుబాబు, మోనంగి నాగేశ్వరరావులు సంతోషం వ్యక్తం చేశారు. ఆదివారం మందసలో మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. కాశీబుగ్గకు చెందిన నవతరం సేవా సంఘం, మిషన్ తలసేమియా, అగ్నిగంగ, సూర్యోదయ పాఠశాల, అగ్నిగంగ జ్యూలయర్స్ ఆధ్వర్యాన మెగా రక్తదాన శిబిరం జరిగింది. కార్యక్రమంలో నవతరం సేవా సంఘం అధ్యక్షులు మాలింది. రవితేజ, సంఘ నాయకులు సీతారామశాస్త్రి, సూర్యోదయ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. ఈ రక్తదాన శిబిరానికి వివిధ గ్రామాల నుంచి యువకులు, మహిళలు పాల్గొన్నారు.

గులుమూరు రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు

విశాలాంధ్ర - కొత్తూరు : నివగాం గులుమూరు పిఆర్‌రోడ్‌కు తాత్కాలిక మరామత్తులు జరిగాయి స్థానిక ఏం.ఎల్.ఏ మామిడి గోవిందరావు సూచనలు మేరకు టీడీపీ నాయుకులు మాజీ వైస్ ఎంపీపీ అగత ముడి సత్యవతి మాధవ్ రావు ఈ రోడ్డు కు రూ.3 లక్షలు తన స్వంత వ్యయంతో కొంత మేర మరామత్తులు చేసారు 8 కి.మీ నిడివి గల గులుమూరు రోడ్డు కొన్నే ళ్లుగా మరామత్తులు లేక గోతులుగా మారింది వాహన దారులు ఇబ్బందులు పడ్డారు. ఈ గులుమూరు రోడ్ కు పూర్తి స్థాయి పునర్ నిర్మాణ పనులుకు నిధులు మంజూరుకు ఎంఎల్ఏ మామిడి గోవిందరావు కృషి చెయ్యాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

హ్యాండ్ బోర్లు మరమ్మతులు

విశాలాంధ్ర - టెక్కలి : మండలంలో దామోదర్ పురం గ్రామంలో పాత కాలనీలో కొన్ని రోజుల నుండి హ్యాండ్ బోర్ పనిచేయకపోవడంతో త్రాగునీరు కోసం ఇబ్బందులు పడుతున్నారు. దీనిని గమనించిన కూటమి నాయకులు ఆధ్వర్యంలో ఆదివారం హ్యాండ్ మరమ్మత్తులను చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన సంయుక్త కార్యదర్శి అనుపమ జనార్ధన రెడ్డి, మాజీ టిడిపి సర్పంచ్ జగదీష్, తదితరులు ఉన్నారు.

నైపుణ్య శిక్షణతో ప్రతిభకు మెరుగు : ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : ప్రతీ విద్యార్థిలో దాగి ఉన్న నైపుణ్యాన్ని, ప్రతిభను వెలికి తీసే సదుద్దేశ్యంలో భాగంగా ఇంపాక్ట్ సంస్థ ద్వారా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో నైపుణ్య శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని లక్ష్యం కలిగి ఉన్న ఇంపాక్ట్ సంస్థ ఆశయం గొప్పదని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని 80 అడుగుల రోడ్డులో ఉన్న ఓ ప్రయివేటు రెస్టారెంట్‌లో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ రీజియన్ - 4 ఐసీఐ క్లబ్స్ ఇనస్టాలేషన్ సెర్మనీ కార్యక్రమం ఆదివారం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో యువతలో నైపుణ్యాన్ని వెలికి తీసే, పోటీ ప్రపంచంలో అన్నిచోట్ల గెలుపు పొందేలా నైపుణ్య దానం చేసే కార్యక్రమాలను ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. తన నియోజకవర్గంలో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి ఇంపాక్ట్ సేవలను విస్తృతం చేయాలని ఆకాంక్షించారు. సంస్థకు సంబంధించి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా తాను అందజేస్తామని వారికి వివరించారు. జాతీయ అధ్యక్షులు సోనూ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇంపాక్ట్ ముఖ్య ఉద్దేశ్యం సమాజ సేవ అని వివరించారు. అన్ని సేవా సంస్థలు విదేశాల్లో పుట్టి భారతదేశంలో వ్యాప్తి చెందుతాయని, అయితే ఇంపాక్ట్ సంస్థ తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభమై విదేశాల్లోనూ తన కార్యక్రమాలను నిర్వహించడం గర్వించదగ్గ విషయమన్నారు. ఇప్పటి వరకు ఈ సంస్థ ద్వారా సుమారు 7000 వేల మందిని శిక్షకులుగా తయారు చేసిన ఘనత ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ తిరుమల చైతన్య మాట్లాడుతూ... యువతను అన్ని విధాలా తీర్చిదిద్దే కార్యక్రమాలు ఇంపాక్ట్ చేపట్టడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో తమ సేవలను మరింత విస్తృత పరచాలని సూచించారు. జిల్లా ఇన్చార్జ్ పల్లంటి చిరంజీవి మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లోని యువత దశ దిశ మార్చే విధంగా ఇంపాక్ట్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని అన్నారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపడం, పరీక్షలు అంటే భయాన్ని దూరం చేయడం, సమయ పాలన తదితర అంశాలపై ఉచితంగా శిక్షణ అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవనశాఖాధికారి ఆర్ వీవీ ప్రసాద్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ సూర్యచంద్రరావు, భాస్కరభట్ల శ్రీరాములు, రీజియన్ 4 రీజనల్ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వరరావు, సతీష్‌కుమార్, బాలకృష్ణ, ఐసీఐ శ్రీకాకుళం సన్ రైజర్స్ బి.వి సత్యన్నారాయణ, సెక్రటరీ కిరణ్మయి, డాక్టర్ రాధాకుమారి, రోజారమణి, భారతి, ఎం లక్ష్మీ, అశోక్ మెహతా, మల్లేశ్వరరావు, లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి : పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

విశాలాంధ్ర - పలాస : మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని, వారు ఆర్థికంగా ఉన్నతస్థితిలోకి రావాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు ఆకాంక్ష అని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. ఆదివారం మెప్మా ఆధ్వర్యంలో పలాస%-%కాశీబుగ్గ మున్సిపాల్టీ 18వ వార్డులో మార్కండేయ మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు, పరపతి సంఘం వార్షిక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఆది నుంచి మహిళాభ్యున్నతి కోసం ఆలోచించే స్వయం సహాయక సంఘాలను మొదలెట్టారని గుర్తు చేశారు. అక్షరాసత్యతతో సంబంధం లేకుండా ఖర్చు, పొదుపు ఇత్యాది వివరాలు ప్రతి మహిళకు స్పష్టమైన అవగాహన ఉంటుందని, వారు తమ కాళ్లపై తాము ఆర్థికంగా నిలబడేందుకు బాసటగా నిలిచినట్లు చెప్పారు. సంఘాలకు ఏడాదికి ఒకసారి ఎన్నికలు నిర్వహిస్తారని, సమర్ధమైన నాయకురాలిని ఎన్నుకుంటే ఆ సంఘ పురోగతి సాధ్యపడుతుందన్నారు. మళ్లీ వచ్చే ఏడాదికి మరొకరు ఆ బాధ్యతలు స్వీకరించాలని, ఇలా సంఘ నిర్వహణపై ప్రతి ఒక్కరికి పూర్తి అవగాహన వస్తుందన్నారు. పార్టీలకతీతంగా పొదువు సంఘాలు ముందుకెళ్లాలని సూచించారు. ప్రభుత్వం తరఫున అందాల్సిన సహకారాన్ని ఓ మహిళగా తప్పనిసరిగా అందిస్తానని హామీ ఇచ్చారు. మహిళా సంఘాల నిర్వహణలో గతంలో చాలా తప్పులు జరిగాయని, ఈ సంఘాలకు రాజకీయ వాసన అంటకుండా చూసుకోవాలన్నారు. సంఘాల్లోని ప్రతి సభ్యురాలికి సమాన న్యాయం జరగాలన్నారు. పొదుపును ముందుకు తీసుకెళ్తూ పరస్పర సహకారం చేసుకుంటూ సంఘాన్ని బలోపేతం చేసుకుంటే ఆర్థికంగా ఎదగాలని ఈ క్రమంలో ప్రభుత్వసాయం తప్పనిసరిగా ఉంటుందన్నారు. పొదువు సంఘాలతో ఆగిపోకుండా కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకుని మరింత ఉన్నత స్థితికి చేరుకోవాలన్నారు. ఆ దిశగా ప్రయత్నించినవారికి తప్పనిసరిగా బాసటగా ఉంటామన్నారు. ఎన్నో ఆదాయ మార్గాలున్నాయన్నారు. రాజకీయాలకతీతంగా అభివృద్ధికి పాటుపడుతూ ఎన్డీఏ కూటమి పనిచేస్తోందన్నారు. గత ఐదేళ్ళ అధికారులకు, పలు శాఖలకు అప్పటి నాయకులు రాజకీయ మరకలంటించారని మండిపడ్డారు, కానీ కూటమి ప్రభుత్వంలో ప్రజలకు మంచి చేసేందుకు స్వేచ్ఛ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వజ్జబాబురావు, లోడగల కామేశ్వరరావు, బడ్డ నాగరాజు, సప్ప నవిన్, గాలి క్రిష్ణ, గురిటి సూర్యానారాయణ, పైల చక్రధర్,దేవకదేవి, సవర రాంబాబు, జోగ మల్లి, డొక్కరి శంకర్, కొరికాన శంకర్, మెహనరాజు, సంతోష్ పండా, కేధార్, మెడిశెట్టి మూర్తి, పాలవలస బుజంగరావు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

జూదారులపై కేసు నమోదు

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : గ్రామ శివార్లలో తోటల్లో జూదం ఆడుతున్న విషయం తెలుసుకున్న రూరల్ ఎస్సై శ్రీనివాస్ సిబ్బందితో అక్కడికి చేరుకుని ముగ్గురు జూదారులను అదుపులోనికి తీసుకున్నారు. బహిరంగ జూదం నేరమని తగిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. జూదారుల నుండి రూ॥6,200/- జప్తు చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

గంజాయి తరలింపు పై ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర - ఆముదాలవలస : మాదకద్రవ్యాలు తరలింపు పై నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ ఆకస్మిక తనిఖీలు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆదివారం నిర్వహించారు. రైల్వే స్టేషన్లు బస్టాండ్లు సమీప ప్రాంతాలు డాగ్ స్క్వేర్ తో కలిపి తిరిగారు. ఆముదాలవలస ఎస్సై వెంక టేష్ ఆధ్వర్యంలో పొందూరు ఆముదా లవలస రైల్వే స్టేషన్లో విశాఖ బరంపురం రైలు భోగీల్లోనూ అలాగే బస్టాండ్ లోను ముమ్మర తనిఖీలు నిర్వహించారు. గంజాయి మాదకద్రవ్యాలను తరలించిన విక్రయించిన కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. జిల్లా ఎస్పీ మహేశ్వర రెడ్డి ఆదేశాలు మేరకు ముమ్మర తనిఖీలు చేపడుతున్నట్లు ఎస్ఐ తెలిపారు. ప్రయా ణికులు తొ మాట్లాడుతూ అనుమానస్ప దంగా గంజాయి విక్రయించినట్లు గమనించిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లకు తెలియజేయాలని కోరారు. ప్రజల సహకరిస్తే గంజాయిని మాదిగ ద్రవ్యాల రవాణాను నిర్మూలించవచ్చని తెలిపారు.

రూ.10 లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించిన ఎమ్మెల్యే రమణమూర్తి

విశాలాంధ్ర- నరసన్నపేట : నియోజకవర్గ ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి ఆదివారం రాత్రి రూ.10 లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. వివరాల్లోకి వెళ్తే పోలాకి మండలం డోల గ్రామానికి చెందిన రుంకు ఉమామహేశ్వరరావు కుమార్తె, ధాన్వి అనే పాప దీర్ఘకాల అనారోగ్యంతో బాధపడుతున్న కారణంగా, మెరుగైన వైద్యం కోసం రూ.10 లక్షలు చెక్కును ఆమె తల్లికి అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్, డోల జగన్ మోహన్ రావు, టిడిపి ప్రతినిధులు, మిరియాపల్లి వెంకట అప్పలనాయుడు, బైరి భాస్కరరావు, లుకులపు రాంబాబు, చిట్టి సింహాచలం, సూరపు నాని, పంగ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్‌లో చెలరేగిన మంటలు

విశాలాంధ్ర- నరసన్నపేట : పట్టణంలోని జాతీయ రహదారికి సమీపంలో ఉన్న డంపింగ్ యార్డ్ లో మధ్యాహ్నం మంటలు చెలరేగాయి. ఆకతాయి వ్యక్తులు డంపింగ్ యార్డు నిప్పు పెట్టారని స్థానికులు చెబుతున్నారు. ఈ మంటలు వల్ల పొగలు దట్టంగా రావడంతో పట్టణంలోని జగన్నాధపురం, పెద్ద పేట వీధులకు చెందిన ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. విషయాన్ని తెలుసుకున్న పంచాయతీ ఈవో, పి. ద్రాక్షాయిని సంఘటనా స్థలానికి వెళ్లి, పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందితో ట్యాంకర్లతో నీటిని తెప్పించి మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. అయినా మంటలు అదుపులోకి రాకపోవడంతో పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది రాత్రి అయిన మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమ పడుతున్నారు.

ఆనందాశ్రమంలో ప్రాయశ్చిత హోమం

విశాలాంధ్ర - పొందూరు : కలుయుగదైవం తిరుమల వెంకటేశ్వరస్వామి ప్రసాదం లడ్డూ ప్రసాదంలో వైసీపీ ప్రభుత్వం హయాంలో ఆవుకొవ్వు, పంచికొవ్వు కలిపి అపవిత్రం చేయడంపై విరుగుడుగా మండలం కృష్ణాపురం ఆనందాశ్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధుపరిషత్ అధ్యక్షులు స్వామి శ్రీనివాస్థానంద ఆధ్వర్యంలో ఆనందాశ్రమంలో ఆదివారం ప్రాయశ్చిత హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి శ్రీనివాసానంద మాట్లాడు తూ తిరుమల స్వామివారిని. ప్రసాదాన్ని కలుషితం చేసి అపవిత్రం చేసినవారికి స్వామి తప్పక శిక్ష విధిస్తారని అన్నారు.

ప్రజల గుప్పెట్లో ప్రభుత్వ ఆస్తులు పట్టించుకోని అధికారులు



విశాలాంధ్ర - జలుమూరు : మండల కేంద్రం, సారవకోటలో పురాతన షెడ్యూల్డ్ కులాల శిథిలమైన వసతి గృహ భవన సముదాయాలు రెండు దశాబ్దాల క్రితం వసతి గృహం కోసం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్మించిన భవనాలు ఒకటి శిథిలావస్థకు చేరగా మరొక భవనం సగం నిర్మాణాల్లో నిలిచిపోయింది. లక్షల రూపాయలు విలువ చేసే వీటిని ప్రజలు వినియోగిస్తున్నారు. శిధిలావస్థలో ఉన్న ఎస్సీ వసతి గృహ భవనాన్ని కొందరు ఆవులు శాలగా వాడుతుండగా సగం నిర్మాణంలో నిలిచిన భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరి చెత్త చెదారంతో దరిద్రంగా మారింది. కోట్లాది రూపాయలు విలువచేసే ఈ స్థలాలను అధికారులు పరిశీలించి ప్రభుత్వ పరంగా వినియోగించుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఉల్లాసంగా ఉత్సాహంగా కబడ్డీ

విశాలాంధ్ర - నందిగాం : మండలం దేవలభద్ర జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడు ఎస్‌వి అనిల్ కుమార్ నేతృత్వంలో జరిగిన మండల స్థాయి స్కూల్ పోటీలు ఆదివారం ఉల్లాసంగా ఉత్సాహంగా జరిగాయి. సుమారు 200 మంది విద్యార్థులు బాలురు ఈ పోటీలలో పాల్గొని కబడ్డీ, కోకో, వాలీబాల్ తదితర ఆటలను ఆడారు. విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు.

వరద బాధితులకు అండగా శ్రీ మిత్రా అకాడమీ

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : మిత్రా అకాడమీ ఎండీ మజ్జి అప్పల సూర్యనారాయణ సారధ్యంలో రెండు వందల కుటుంబాలకు సరిపడే నిత్యావసర వస్తువులు మరియు నూతన వస్త్రాలు విజయవాడ వరద బాధితులకు అందించేందుకు శ్రీకాకుళం నుండి ఒక వాహనంపై ఆదివారం పి ఎస్ ఎన్ ఎం స్కూల్ జంక్షన్ వద్ద శ్రీ మిత్రా అకాడమీ ఆధ్వర్యంలో వరద బాధితులకు అందించేందుకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీకాకుళం జిల్లా చైర్మన్ పి. జగన్ మోహన్ రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు స్వచ్ఛంధ సేవకులు బీజేపీ యువనేత దన్నాన మధన్ మోహన్, స్టార్ వాకర్స్ క్లబ్ కో ఆర్డినేటర్ ఎస్. జోగి నాయుడు వైసీపీ నేత రౌతు సుమతీ మోహన్, శంకర రావు శ్రీ మిత్రా అకాడమీ విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ శయన వీధి రామ్ మందిరం వద్ద ఘనంగా అన్నదాన కార్యక్రమం

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : అరసవిల్లి శ్రీ శయన వీధి శ్రీ సీతా రామ మందిరం లో వెలసిన వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు నిమర్జనం తరువాత శ్రీ గణేష్ కల్చరల్ అసోసియేషన్ కమిట్ అండ్ యూత్ వారు భారీ అన్నదాన కార్యక్రమం చేపట్టటం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ వారు ఆహ్వానం మేరకు స్థానిక ఎమ్మెల్యే గోండు శంకర్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపం మని ప్రతీ ఒక్కరూ స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువకులు రాయపల్లి అర్జున్, నవీన్, 26వ ఇంచార్జ్ రమణ, 25వ ఇంచార్జ్ తెలుగు నాగరత్నం, తెలుగు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రం సారవకోటలో ఘనంగా గణేష్ నిమజ్జనం

విశాలాంధ్ర - జలుమూరు : మండల కేంద్రం సారవకోటలో కరణం బ్రాహ్మణ వీధుల సంయుక్తంగా గత 15 రోజులుగా నిర్వహించిన వినాయక ఉత్సవాలు ఆదివారం రాత్రితో ముగిసాయి. ఏడు గంటలకు ప్రారంభమైన నిమ్మజ కార్యక్రమం అర్ధరాత్రి 12 గంటల వరకు యువకులు పలు ఆటపాటలు ఆనందాల మధ్య స్వామి వారి కార్యక్రమం జరిగింది. పురవీధుల్లో స్వామివారికి అనేకమంది కుటుంబాలు దర్శించి ఆశీస్సులు అందుకున్నారు. విద్యార్థిని విద్యార్థులు పెద్దలు స్వామి ముందు పాటలకు ఆడుతుంటే పెద్దలు సంబర పడ్డారు. గ్రామంలో అన్ని నిమజ్జన కార్యక్రమాలు పూర్తయిన తదుపరి చివరగా ఈ గణేష్ నిమజ్జనం జరగడం గ్రామంలో అందరూ పాల్గొని స్వామివారి ప్రసాదాలు స్వీకరించారు. స్వామి వారు బయలుదేరే ముందు సినీ నటుడు బాలయ్య నటించిన చిత్రంలో వాబ గ్రామానికి చెందిన రామారావు ప్రదర్శించడం పలువురు సూపర్ లుక్ ఆకట్టుకుంది.

ఇంటింటికి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

విశాలాంధ్ర - టెక్కలి : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలుతో రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆదేశాల మేరకు టెక్కలి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బగాది శేషగిరిరావు ఆధ్వర్యంలో ఆదివారం రాధవల్లభపురం గ్రామంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయి 100 రోజుల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను కొంతమేరకు నెరవేర్చిన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం అనే బృహత్తర స్వీకారం చుట్టిన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్ళి కూటమి ప్రభుత్వం ఈ 100 రోజుల్లో చేసిన మంచిని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ఏవో హనుమంతు రావణమూర్తి, పంచాయతీ సెక్రటరీ క్రాంతి కుమార్, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు సీపాన సంజయ్, వాదాన జగదీశ్వరరావు, సింగుపురం సీతారాం, సనవల వరప్రసాద్, పేర పాల్గుణరావు, పైడి అమర్, పైడి లక్ష్మన్, లండ ఆశోక్, సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ కార్యకర్త, గ్రామ పెద్దలు, మహిళలు, యువత పాల్గొన్నారు.

ఎరువులు, పురుగుల మందులపై రైతులు ఆరోపణలు చల్లవానిపేటలో దగా వ్యాపారం

విశాలాంధ్ర - జలుమూరు : మండలం చల్లవానిపేట జంక్షన్‌లో ఎరువుల దుకాణాల్లో వ్యాపారులు ఇష్టారాజ్యంగా రైతులను దోచుకుంటున్నారని పలువురు రైతులు బాహాటంగా ఆరోపిస్తున్నారు. ఇక్కడ పురుగు మందులు ఎరువులు వారికి నచ్చినవే అందిస్తున్నారని అడిగినవి లేదంటున్నారని విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వం అందించిన సరుకులు అంతంత మాత్రమే అయినందున నగదు దృష్ట్యా అరువులు కొనుగోలు చేస్తున్నందున వ్యాపారులు తగిన రీతిలో రైతులకు మోసగిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. చల్లవానిపేటలో ఉన్న వ్యాపార దుకాణాల్లో ఒకరిద్దరూ వ్యాపారులు ఘోరంగా మోసం చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. గతంలో వ్యవసాయ శాఖ విజిలెన్స్ పలు శాఖలు తనిఖీలు నిర్వహించాలని నేడు వారు రికార్డులకే పరిమితం అవుతున్నారని విమర్శలున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు పరిశీలించి చల్లవానిపేట జంక్షన్ వ్యాపారంలో జరుగుతున్న మోసాలపై నిఘా ఉంచాలని రైతులు కోరారు. దగా పడుతున్న రైతులు పై జిల్లా ఉన్నతాధికారి న్యాయం చేయాలని పలువురు కోరారు.

ఇది ముంచే ప్రభుత్వమని తొందర్లో ప్రజలకు తెలుస్తుంది

ప్రజల పక్షాన పోరాడండి అండగా ఉంటాం : కృష్ణదాస్, తిలక్

విశాలాంధ్ర - నందిగాం : బూటకపు హామీలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం వల్ల అన్యాయాలకు గురవుతున్న ప్రజలకు కార్యకర్తలకు అండగా నిలవాలని మాజీ డిప్యూటీ సీఎం వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్, టెక్కలి నియోజకవర్గం ఇన్చార్జి పేరాడ తిలక్ పేర్కొన్నారు. ఆదివారం ముఖ్య కార్యకర్తలు సమావేశానికి ధర్మాన కృష్ణ దాస్, పేరాడ తిలక్ హాజరై ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో వైఎస్ఆర్సిపి కార్యకర్తలపై జరుగుతున్న దాడులను కలిసికట్టుగా ప్రతిఘటించాలని కార్యకర్తలకు అండగా నిరంతరం మీ వెంట మేముంటామని అన్నారు. 100 రోజులు పాలనలో హామీలన్నీ అమలు చేయని చంద్రబాబు నాయుడు తిరుపతి లడ్డూలంటూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై లేనిపోని ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నార తిలక్ అన్నారు. సూపర్ సిక్స్ హామీలు అమలుపై టిడిపి నాయకులను ప్రభుత్వాన్ని ప్రతి ఒక్క కార్యకర్త నిలదీయాలని సూచించారు. ఈ సందర్భంగా నూతనంగా జిల్లా పార్టీ అధ్యక్షులుగా నియమితులైన ధర్మాన కృష్ణదాస్ ని టెక్కలి నియోజకవర్గ ఇన్చార్జి పేరాడ తిలక్, స్థానిక జడ్పిటిసి దుబ్బ వెంకటరావు, ఎంపీపీ రోణంకి ఉమామల్లయ్య, మండల పార్టీ అధ్యక్షుడు నూక సత్యరాజు, సీనియర్ నాయకులు అన్నపు రామారావు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజారావు మాస్టారుకు రవీంద్రభారతిలో సత్కారం

విశాలాంధ్ర - పొందూరు : హైదరాబాద్ రవీంద్రభారతిలో ఆదివారం భవానీ సాహిత్య వేదిక(కరీంనగర్)ఆధ్వర్యంలో శ్రీమద్భగవద్గీత విశ్లేషణాత్మక గ్రంథ ఆవిష్కరణ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా శ్రీశ్రీ కళావేదిక ప్రధాన కార్యదర్శి వావిలిపల్లి రాజారావు మాస్టారిని ఘనంగా సన్మానించారు. ఈ గ్రంథంలో తొలి అధ్యాయంపై వర్తమాన సామాజిక కోణాన్ని అన్వయించి మాస్టారు విశ్లేషణ జరిపిన నేపథ్యంలో ఈ పురస్కారాన్ని జరిపారు. దుశ్శాలువ, పుష్ప గుచ్ఛాన్ని అందజేశారు. ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, గీతా ప్రచారక్ యోగి రవికాంత్ టాటా, ఆచార్య మసన చెన్నప్ప,సమావేశ కర్త డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్ తదితరులు పాల్గొని సత్కారం జరిపారు.భగవద్గీత విశ్లేషణ ప్రతిని మాస్టారికి ప్రదానం చేశారు.మిగిలిన 17 అధ్యాయాలపై కూడా నేటి సామాజిక పరిస్థితులకు అనుగుణంగా విశ్లేషణ జరిపిన ఇతర రచయితలకు ఇదే వేదికపై సత్కరించారు.

తహశీల్దార్ గోవిందరావు సేవలు మరువలేనివి

విశాలాంధ్ర - పొందూరు : నాలుగు దశాబ్దాల పాటు రెవెన్యూ శాఖలో విశిష్ట పాత్ర పోషించిన విశ్రాంత తహశీల్దార్ బలివాడ గోవిందరావు సేవలు మరువలేనివని విశ్రాంత జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బగాది జగన్నాథరావు అన్నారు. ఇటీవలనే పదవీవిరమణ చేసిన గోవిందరావుకు, అతని సతీమణి అరుణ కుమారిని ఆయన సన్మానించారు. ఆదివారం స్థానిక దేవాంగ కళ్యాణ మండపంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆయనను పలువురు అధికారులు, ఉపాధ్యాయులు,బంధు మిత్రులు, శిష్ట కరణ సామాజిక సంఘ సభ్యులు, చేనేత కార్మికులు దుశ్శాలువలు కప్పి, జ్ఞాపికలను అందజేసి సన్మానించారు. విశ్రాంత ఎం.పి.డి.వో కుప్పిలి శ్రీనివాసరావు, విశ్రాంత తహశీల్దార్ బలివాడ రాజ మోహనరావు, విశ్రాంత గెజిటెడ్ హెచ్.ఎం పాలవలస దివాకర్ పాత్రో, విశాఖపట్నం రహదారులు, భవనాల సహాయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.పాండురంగారావు, జిల్లా పరిషత్ ఎ.వో కె.రామేశ్వర రావు, శిష్ట కరణ సంక్షేమ ప్రతినిధి కుప్పిలి రవికుమార్, విశ్రాంత ఎ.ఎస్.ఐలు పట్నాయకుని కృష్ణారావు, వెంకటరమణమూర్తి తదితరులు సన్మానితుని సేవలను వివరిస్తూ మాట్లాడారు.

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న రవికుమార్

విశాలాంధ్ర - పొందూరు : తిరుమల వెంకటేశ్వరస్వామిని ఆదివారం ఎంఎల్‌ఎ కూన రవి కుమార్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీవారి భక్తులైన రవికుమార్ తిరుమల ప్రసాదం లడ్డూను అపవిత్రం చేయడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనకు కారకు లైనవారిని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కూటమి ప్రభుత్వం విడిచిపెట్టదన్నారు. రవికుమార్ పొందూరు పట్టణ నాయకులు బడాన శేషాగిరినాయుడు, ఎంపీటీసీ బి.హారిక, మాజీ సర్పంచ్ అనకాపల్లి విజయలక్ష్మి, ఎంఎంఎస్ అధ్యక్షురాలు పైడి అరుణ శ్రీవారిని దర్శించుకున్నారు.

స్వర్ణాంధ్ర లక్ష్యంగా 2047 విజన్ డాక్యుమెంట్ : జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : జిల్లా సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా రూపొందిస్తున్న స్వర్ణాంధ్ర 2047 డాక్యుమెంట్ లో జిల్లా స్థాయి ప్రణాళిక ప్రస్ఫుటంగా ఉండేలా ప్రజలు, ప్రజా ప్రతినిధుల సూచనలు సలహాలు స్వీకరిస్తున్నామని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ చెప్పారు. ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ వికసిత్ భారత్ నేపద్యంలో రాష్ట్రంలో స్వర్ణాంధ్ర ఏ2047 లక్ష్యసాధన కోసం మండల, జిల్లాస్థాయిలో అభిప్రాయ సేకరణ అనంతరం ఆయా ప్రణాళికలను క్రోడికరించి జిల్లాస్థాయి ప్రణాళికను అక్టోబరు 15 లోగా ప్రభుత్వానికి అందజేయనున్నామని, ఇందులో భాగంగా రానున్న ఐదేళ్ల కాలంలో 2024 నుండి 2029 వరకు ఒక విజన్ తో కూడిన నివేదిక రూపొందించవలసివుందన్నారు. జిల్లాలోని ప్రతి శాఖ ఈ లక్ష్యసాధనలో నిర్ణయాత్మక పాత్ర పోషించవలసివుందన్నారు. స్వర్ణాంధ్రఏ2047 డాక్యుమెంటేషన్ రూపకల్పనలో భాగంగా సెప్టెంబరు 21 నుండి అక్టోబరు ఐదవ తేదీ వరకు నిర్వర్తించవలసిన కార్యాచరణను వివరించారు. పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు, జిల్లాస్థాయి ప్రజాప్రతినిధులు, బ్యాంకర్లు, రైతులు, వాణిజ్యరంగం, ఇతర అసోషియేషన్లు, తదితరులతోకూడా సమావేశాలు నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించామన్నారు. స్వర్ణాంధ్ర ఏ2047 ప్రాముఖ్యతపై పాఠశాల, ఇంటర్మీడియేట్ తదితర కళాశాలల స్థాయిలో వక్తృత్వ క్విజ్ పోటీలు, చర్చాగోష్టులు నిర్వహించేందుకు, అలాగే గ్రామ పంచాయితీ స్థాయిలో గ్రామ సభలు కూడా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. తద్వార ప్రణాళికలో ప్రజల సూచనలు, సలహాలను స్వీకరించి వ్యవసాయ, ఉద్యాన, మత్స్య రంగాల్లో ప్రస్తుత విస్తరణ , దిగుబడులు, రానున్న రోజుల్లో అంతర సాగు విధానం, దాయం పెంపు, ప్రకృతిసాగు విస్తీర్ణ పెంపు, తదితర అంశాలు, పారిశ్రామిక, పర్యాటక రంగ, ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్ల స్థాపన, వంటి అంశాలను ప్రణాళికలో జోడిస్తున్నామని, ఇందుకోసం ప్రజల నుంచి ప్రజాభిప్రాయ సేకరణ కోసం 11 ప్రశ్నలతో కూడిన క్యూఆర్ కోడ్ను అందుబాటులో ఉంచామని వాటి ద్వారా ప్రజలు తమ అభిప్రాయాలు తెలియజేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.